
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 26 నవంబర్ 2024

5

తిరుపతి



సిపిఎం నగర కార్యదర్శిగా కె.వేణుగోపాల్



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సిపిఎం నగర నూతన కార్యదర్శిగా కె.వేణుగోపాల్ ఎన్నికయ్యారు. నగర తొమ్మిదో మహాసభ ఆదివారం తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ప్రజా సమస్యలపై ప్రతినిధులతో కలిసి చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్లు కె.వేణుగోపాల్ తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి విచ్చేశారు. నగర కార్యదర్శివర్గ సభ్యులుగా టి.సుబ్రమణ్యం, ఎం.మాధవ్‌కృష్ణ, పి.బుజ్జి, పి.చిన్న ఎన్నికయ్యారు. కార్యవర్గంలో ఎం.నరేంద్ర, ఆర్.మల్లికార్జునరావు, ఎ.రాధాక్రిష్ణ, ఎం.రాజు, రమేష్, ఎం.జయంతి, రఘు, ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. తిరుపతి నగరంలో యుడిఎస్ సమస్య ఎక్కువగా ఉందని, టిటిడిలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, పర్మినెంట్ కార్మికుల సమస్యలపైనా, అసంఘటితరంగ కార్మికుల సమస్యలపైనా భవిష్యత్‌లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని నూతన కమిటీ వెల్లడించింది.

'సాగు' నీటి 'చింత'



సాగునీటి కాల్వల నిర్వహణ లేక ఏపుగా పెరిగిన కలుపు మొక్కలు

సంఘాల ఎన్నికలు జరిగేనా..!

సా...గుతున్న ఓటర్ల గుర్తింపు

డిసెంబర్లో నిర్వహణకు సన్నాహాలు

తిరుపతి జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పదేళ్ల తర్వాత మళ్లీ ఆయకట్టు ఎన్నికలకు తెరలేపింది. వచ్చే నెల 5, 14 తేదీల్లో నిర్వహించేందుకు ఇటీవల షెడ్యూల్ జారీ చేసింది. అయితే అధికారుల్లో షెడ్యూల్‌పై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇప్పటికి రెండు సార్లు నోటిఫికేషన్ జారీ అయ్యి మళ్ళీ వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ షెడ్యూల్ ప్రకారమైనా ఎన్నికలు సజావుగా డిసెంబర్లో జరుగుతాయా అనే అనుమానాలు అధికారుల్లోనూ, రైతుల్లోనూ వ్యక్తమవుతోంది. తిరుపతి జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 599 చెరువులకు, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో స్వర్ణముఖి ఆనకట్ట కింద ఆరు కమిటీలకు, అరణియార్ ప్రాజెక్టు కింద ఐదు కమిటీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా 610 నీటి సంఘాలకు జిల్లా నోడల్ అధికారి మదన్ గోపాల్ రెడ్డి(శ్రీకాళహస్తి ఇరిగేషన్ శాఖా ఈఈ) ఆధ్వర్యంలో డిసెంబర్ 5 నుంచి 14వ తేదీ వరకు ఎన్నికలు జరగాల్సి ఉంది.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండుసార్లు ఆయకట్టు ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు హయాంలో ఒకసారి జరిగాయి. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పూర్తిగా రద్దు చేసింది. సాగు నీటి సంఘాల కమిటీలు, వాటి అధ్యక్షులు ఉన్నప్పుడు పెద్ద ఎత్తున సాగు నీటి యాజమాన్య అభివద్ధి పనులు జరిగేవి. చెరువులు, చెరువు కట్టలు, తూములు, వరవ కాలువలు, పంట కాలువల మరమ్మతు పనులు విరివిగా చేసేవారు. కమిటీ సభ్యులు, అధ్యక్షులకు హోదా, స్వయం ప్రతిపత్తి ఉండేది. కలుజులు, కాలువలు, తూములు పర్యవేక్షించే సిబ్బందికి సకాలంలో వేతనాలు అందేవి. అయితే సాగు నీటి సంఘాల కమిటీలు రద్దు కావడంతో ఆయకట్టు రైతులకు కష్టాలు మొదలయ్యాయి. వరవ కాలువలు, పంట కాలువలు బాగు చేసే వారు కరువయ్యారు. ఆ కాలువల్లో పూడిక తీత, ముళ్ల పొదల తొలగింపు పనులను ఆయకట్టు రైతులే సొంత ఖర్చులతో చేసుకోవాల్సి వస్తోంది. కొన్ని గ్రామాల్లో వరవ కాలువలను బాగు చేసుకునే పరిస్థితి లేక చెరువు నీటిపైనే ఆధారపడి పంటలు సాగు చేసే ఆయకట్టు రైతులు వ్యవసాయాన్ని విరమించుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. కాళంగి రిజర్వాయర్ పరిధిలో కుడి కాల్వ కింద 2900 ఎకరాల ఆయకట్టు, ఎడమకాల్వ కింద 1700 ఎకరాల ఆయకట్టు సాగుబడిలో ఉంది. కుడి కాల్వ ద్వారా తొట్టంబేడు, బీఎన్ కండ్రిగ మండలాలకు, ఎడమ కాల్వ ద్వారా కేవీబీపురం మండలానికి సాగునీరు అందుతోంది. కుడి, ఎడమ కాల్వల గట్లు పూర్తిగా దెబ్బతినడం, ముళ్లకంపలు పెరిగిపోవడంతో సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న పరిస్థితి నెలకొంది. కాలువలు బండరాళ్లు, మట్టితో పూడిపోవడం, ఆక్రమణలకు గురి కావడంతో నీటి ప్రవాహం ముందుకు సాగడంలేదు. ప్రత్యామ్నాయంగా పంటల సాగుకు రూ. లక్ష నుంచి రూ. లక్షన్నర వెచ్చించి వందల అడుగుల లోతులో రైతులు బోర్లు వేస్తున్నారు. అదే కాలువల నిర్వహణను పట్టించుకుంటే ఈ అవస్థలు తప్పేవని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సా.. గుతున్న ఓటర్ల గుర్తింపు

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కౌంట్‌డౌన్ మొదలైన నేపథ్యంలో అధికారులు ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం నీటి సంఘాలను నిర్లక్ష్యం చేయడంతో జాబితాలను మొత్తం సవరించుకుని సరికొత్తగా తయారు చేసుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టు కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి జలవనరుల శాఖ ప్రత్యేక అధికారులను నియమించింది. ఓటర్ల జాబితా సవరణ, ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటి వరకు తిరుపతి జిల్లాలో సవరించిన ఓటర్ల జాబితాను అధికారులు వెల్లడించలేదు. పొలం సాగులో ఉండి, సర్వే నంబర్, పాసుపుస్తకం ఉంటే ఆ రైతును ఓటరుగా పరిగణిస్తారు. అయితే పూర్తి స్థాయిలో ఓటర్ల జాబితా సిద్ధం కాకపోవడంతో ఎన్నికలు వాయిదా పడొచ్చా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నామినేటెడ్ పదవులు రాక నైరాశ్యంలో ఉన్న కొందరు కూటమి నేతలు నీటి సంఘాలకైనా అధ్యక్షులై ఆ పదవీ ముచ్చట తీర్చుకోవాలనుకుంటున్న నేపథ్యంలో ఎన్నికలు మళ్ళీ వాయిదా పడితే ఎలాగబ్బా అంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు.

సొంత ఖర్చులతో కాల్వల నిర్వహణ: రైతు నాగరాజు



ఆయకట్టు సంఘాలు లేకపోవడంతో పంట కాలువల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. రైతులంతా కలిసి సొంత ఖర్చులతో కాలువలు బాగు చేసుకుంటున్నాం. పెట్టుబడికి ఇది అదనపు ఖర్చు. ఆయకట్టు ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది.



సిఐటియు అధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ

నేడు కలెక్టరేట్‌కు తరలిరండి

కార్మిక, రైతుసంఘాల పిలుపు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దేశవ్యాప్తంగా కార్మిక, రైతుసంఘాల పిలుపులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వద్ద జరగనున్న భారీ ధర్నాకు జిల్లా నలుమూలల నుంచి కార్మికులు, రైతులు పెద్దసంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి జనార్ధన్, హేమలత పిలుపునిచ్చారు. గత వారం రోజులుగా పోస్టర్లను ఆవిష్కరిస్తూ, కరపత్రాలను పంచి పెడుతూ విస్తృత ప్రచారం చేసినట్లు తెలిపారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తిరుపతిలో జరగనున్న మహాధర్నాలో పాల్గొంటారని పేర్కొన్నారు.

చంద్రగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలను పంచిపెట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర మాట్లాడుతూ కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో ధర్నాలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడుకుంటూ, ఆరోగ్య, విద్య, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే సుమన్, చంద్రగిరి మండల కన్వీనర్ యుగంధర్, కో కన్వీనర్ వాణి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నాగభూషణమ్మ, సుమ, కష్ణమ్మ, కుసుమ, శోభ, జమున, సుభాషిని, కవిత, సిఐటియు నాయకులు ప్రకాష్, సోను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్కాట్ కష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జనసేన నాయకులు, రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు వివిధ సేవ సంఘాల ప్రతినిధులు, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ఆర్కాట్ కష్ణప్రసాద్ కి స్వీట్స్ తినిపించి అక్షింతలతో ఆశీర్వదించి దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ , గోపి , సుబ్బయ్య , ప్రకాష్ , శాంతి , మునిబాబు , సాయి , ఆనంద్ , శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి -వరదయ్యపాలెం

మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శ్రీకాళహస్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు . ఈ తనిఖీలో రికార్డులు సరిగా లేని రూ.2,86,618 విలువగల పలు పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. రికార్డులు సరిగా నిర్వహించక పోతే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని హెచ్చరించారు. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని , ఎమ్మార్పీ ధరలకే అనుమతి ఉన్న కంపెనీలు మాత్రమే క్రయవిక్రయాలు జరుపవలెనని ఆదేశించారు. ప్రతి దుకాణదారుడు ధరల పట్టికలో ప్రతిరోజూ వివరాలు పొందుపరచాలని తెలియజేసారు. సత్యవేడు వ్యవసాయ అధికారి మురళి, విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

డార్విన్ జీపరిణామ దినోత్సవం 'జయహో'

ప్రజాశక్తి- రేణిగుంట

రేణిగుంట బాలుర పాఠశాలలో 'డార్విన్ జీవపరిణామం జయహో' అంటూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 'పర్యావరణంపై సైన్సు డ్రామా'ను సైన్సు సెంటరులో ప్రదర్శించిన విద్యార్థులకు ప్రసంస పత్రాలను ఇచ్చారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు ఓ. వెంకట రమణ మాట్లాడుతూ చార్లెస్ డార్విన్ రచించిన జీవజాతుల పుట్టుక గ్రంథం 165 సంవత్సరాల ముందు వెలువడి సంచలనం సష్టించిందన్నారు. జీవుల పుట్టుక ,పరిణామం ప్రకతి సహజ ప్రక్రియ అని, ఎవరో ఒకరి సష్టి కాదని నిరూపించిన ప్రకతి సిద్ధాంతం, జీవ మనుగడ కోసం చేసే పోరాటంలో ఏకకణ జీవి నుండి బహుకణ జీవి రూపంగా మారటం- జలచరం నుండి ఉభయచరంగా, భూచరంగా మారడం, ద్విలింగ దేహ స్థాయి నుండి ఏక లింగ స్థాయికి మారడం మూలమైన మలుపులన్నారు.జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కుప్పస్వామి, బాలురు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు జనార్ధన్, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు విజయ, లావణ్య పాల్గొన్నారు.

ప్రజా 'సమస్యల' వేదిక



ధనవంతులకు అందుబాటులో ఉండేలా షాపు



కలెక్టరేట్‌లో మూతబడి ఉన్న రెస్టారెంట్



కలెక్టరేట్‌లో కనీస వసతులు కరువు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'కూటమి' ప్రభుత్వం తీసుకొచ్చిన సరికొత్త పథకం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'.. ఈ వేదికలో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయో లేదో గాని తిరుపతి కలెక్టరేట్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు మాత్రం కనీస వసతులు కరువయ్యాయి. ప్రతి సోమవారం ఉదయం 6 గంటల నుంచే కలెక్టర్‌కు, ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో వస్తుంటారు. అయితే కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరించేది 9 గంటలకు ప్రారంభం అవుతుంది. టోకెన్ నంబర్లు ఇచ్చేది 10 గంటలకు. క్యూలైన్లలో వేచి ఉంటారు. సాయంత్రం 3 గంటల వరకూ వినతుల స్వీకరణ ఉంటుంది. ఎక్కువమంది యువకులు రారు. వచ్చేదంతా వృద్ధులు, మహిళలు, వికలాంగులు,రైతులు. ప్రతిసారీ రెవెన్యూ సమస్యలే ప్రధానంగా ఉంటాయి. ఆ తరువాత సామాజిక భద్రతా పింఛన్‌దారులు వస్తుంటారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ వేచి ఉండే వీరికి కనీసం తాగునీటి వసతి లేదు. దాదాపు ప్రతి సోమవారం 500-700 మంది వరకూ కలెక్టరేట్‌కు ఫిర్యాదుదారులు వస్తారు. అయితే వీరికోసం కనీసం ఆర్ఒ ప్లాంట్ లేదు. ఉద్యోగుల సౌకర్యార్థం స్టాఫ్ రూమ్ బయట మినరల్ వాటర్ ప్లాంట్ ఒకటి ఉంది. అక్కడకు వెళ్లి నీళ్లు తాగితే ఉద్యోగులు అరుస్తారని కలెక్టరేట్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుచానూరుకు వెళ్లి షాపుల వద్ద నీళ్లు కొనుక్కుని తాగాల్సిందే. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వేచి ఉన్న వారిలో వృద్ధుల్లో బిపి, సుగర్‌లతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉంటారు. వీరికి అల్పాహారం గానీ, మధ్యాహ్న వేళ భోజనం చేయడానికి గానీ ఎటువంటి క్యాంటిన్ సౌకర్యం లేదు. ఫిర్యాదుదారులకు అనుకూలంగా ఉండే క్యాంటిన్‌ను 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూత వేసింది. దాని పక్కనే బాలాజీ స్నాక్స్ ఓ షాపు ఉంది. అయితే పిజ్జాలు, బర్గర్లు, ఎగ్‌పఫ్స్, కూల్‌డ్రింక్స్ ఉంటాయి. ఈ షాపు కేవలం డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. పేదవారు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. పేదవారికి సాధారణ అల్పాహారం, భోజన సౌకర్యం అందుబాటులో లేని పరిస్థితి ఏడు నెలలుగా నెలకొంది. కలెక్టరేట్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు 'అన్నాక్యాంటిన్' పెట్టాలన్న డిమాండ్ ఉన్నా, ఆ దిశగా అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఏదిఏమైనా ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారం ఏమోగాని, వారికి మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత స్వయానా కలెక్టర్‌కు ఉంది.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 222 అర్జీలు : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జిల్లా నలుమూలల నుండి క్షేత్రస్థాయిలో పరిష్కరించబడని సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల ఫిర్యాదులకు సావధాన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 222 అర్జీలు వచ్చాయి. అత్యధికంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి 135 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిపిఓ సుశీల దేవి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో 26 వినతులు : అదనపు కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 26 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. అందులో ముఖ్యంగా టి. డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, వీధుల్లో చెత్త తొలగించాలని, టిడ్కో ఇండ్లు ఇప్పించాలని, డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని కోరారని తెలిపారు. కాగా పి.జి.ఆర్.ఎస్.లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ తమ వార్డు తో పాటు, నగరంలోని పలు వార్డుల్లో సమస్యలను అధికారుల దష్టికి తెచ్చినా ఇంకా పరిష్కరించలేదని అన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ ఆర్.సి.మునికష్ణ అధికారులను కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.



'హింస'ను అరికట్టండి : ఐద్వా

లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా విస్తత క్యాంపెయన్ చేయాలని 1981లో యునెస్కో ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చిందని, నాలుగు దశాబ్దాలు గడిచినా మహిళలపై హింస బహు రూపాల్లో జరుగుతూనే ఉందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సాయిలక్ష్మి అన్నారు. జిల్లాలో అనేక విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, హాస్పటల్స్, నర్సింగ్ కళాశాలలు, షాపింగ్ మాల్స్, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, వేలాదిమంది మహిళలు పనిచేస్తున్నారని, వీరు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారన్నారు. అంతర్గత కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, స్వచ్ఛంద సంస్థలను, మహిళాసంఘాలను, మేధావులను ఆహ్వానించాలని కోరారు. డిసెంబర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాయకులు జయంతి, సత్యశ్రీ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ శ్రమదానం


ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం చూపడంతో, పేరుకుపోయిన చెత్తను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సోమవారం శ్రమదానం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్‌రవి మాట్లాడుతూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విధులకు దుమ్మా కొడుతూ సమస్యలను గాలికి వదిలేశారన్నారు. ఆవరణలో గడ్డి, చెట్లు పెరిగి అపరిశుభ్రంగా, అనారోగ్యానికి నిలయంగా ఉన్నాయన్నారు. తరగతి గదులు దుమ్ము ధూళితో నిండిపోయాయని, వాష్‌రూమ్స్ శుభ్రం చేయక దుర్వాసతో ఉన్నాయన్నారు. కనీసం తాగడానికి నీళ్లు లేని దుస్థితి నెలకొందన్నారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళి, లోకేష్, హర్షద్, సంతోష్ పాల్గొన్నారు.



వైసిపిలో 'వలస'బాట

భూమన్‌కు ఎదురీతేనా..!



ప్రమాణ స్వీకార (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షునిగా టిటిడి మాజీ ఛైర్మన్, తిరుపతి మాజీ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డిని ఆ పార్టీ ప్రకటించింది. అట్టహాసంగా ప్రమాణ స్వీకారమూ చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తొలగించి ఆ పగ్గాలను భూమనకు అప్పగించారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లోనూ భూమన కరుణాకర్‌రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అన్నిచోట్ల ఆయన చేస్తున్న సమీక్షలు సత్‌ఫలితాలను ఇస్తున్నాయని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే సొంత నియోజకవర్గమైన తిరుపతిలో మాత్రం ఎదురుగాలి వీస్తోంది. 48 డివిజన్లలోని కార్పొరేటర్లు వైసిపి అధికారంలో ఉన్నపుడూ ప్రతిరోజూ భూమన ఇంటికెళ్లి 'అటెండెన్స్' వేయించుకునేంతగా దగ్గరగా ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూమన దగ్గర మొహం చాటేస్తూ వచ్చారు. తెలుగుదేశం, జనసేన వైపు చూస్తుండటం గమనార్హం. తాను వెన్నుదన్నుగా నిలిచినా వైసిపి సీనియర్ లీడర్ పెద్దారెడ్డి సిద్దారెడ్డి సైతం వూగిసలాటలో ఉన్నారని తెలుస్తోంది. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ తాను వేసుకున్న ఉంగరంలోనూ భూమన ఫొటో, లాకెట్‌లోనూ భూమన ఫొటోపెట్టుకుని ప్రధాన అనుచరునిగా ఉన్నారు. అయితే ఆయన సైతం కూటమితో 'టచ్'లో ఉన్నారు. తిరుపతి నుంచి పోటీచేసి ఓడిపోయిన భూమన తనయుడు అభినయ్ కార్యకర్తలకు దూరంగా ఉండడంతో వైసిపిలో ఓ మాజీ కార్పొరేటర్ 'ఆదుకునేవారు లేరు, ఉండేవారు లేరు' అంటూ ఫేస్‌బుక్‌లో కామెంటు వెలిసాయి. దీంతో స్వయానా భూమన్ జోక్యం చేసుకుని ఆ పోస్టు తీసేయాలని కోరడంతో ఆ కార్పొరేటర్ రెండు రోజుల అనంతరం కామెంట్‌ను సోషల్ మీడియాలో తొలగించారు. ఏదిఏమైనప్పటికీ తిరుపతిలో వైసిపికి కార్పొరేటర్ల నుంచే పెద్దఎత్తున ఎదురుగాలి వీయనుంది. ఇదంతా కార్పొరేషన్ మేయర్ పదవిని దక్కించుకునేందుకు 'కూటమి' వ్యూహంలో భాగంగానే ఈ వలసల పరంపర కొనసాగనుంది. ఈ వలసలకు బిసి నేతగా ముద్ర వేసుకున్న వైసిపి మాజీ లీడర్ అన్నా రామచంద్ర యాదవ్ కీలకంగా వ్యవహరిస్తూ, తన కుమార్తెకు మేయర్ పదవి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుండటం గమనార్హం.

అదానీతో ఒప్పందాన్ని రద్దు చేయాలి : సిపిఎం



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి.నాగరాజు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్‌లో అదానీతో జరిగిన ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని, నిందితుల పేర్లను వెల్లడించి, దోషులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. తిరుపతి యశోదానగర్‌లోని సిపిఎం కార్యాలయంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నగర కార్యదర్శి వేణు అధ్యక్షతన జరిగింది. వందవాసి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో పాలక పార్టీగా ఉన్న బిజెపి అధికార ప్రతినిధి సందీప్‌పాత్ర ఈ కుంభకోణాన్ని కొట్టిపారేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, కాశ్మీర్‌ల్లో దూకుడుగా దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ షేర్ల మాయాజాలం చేసినట్లు ఎన్నికలకు ముందు హిడెన్‌బర్గ్ నివేదిక ఇచ్చినా, దానిపై విచారణ జరిపించాలని ఎంతగా కోరినా పార్లమెంట్ స్తంభించిపోయినా మోడీలో చలనం లేదన్నారు. సుప్రీం సైతం 'సెబీ'కి అప్పగించి వారి నివేదికతో సరిపెట్టేసిందన్నారు. సెబీ ఛైర్మన్‌గా ఉన్న మాధవి పూరి బుచ్ భర్తకు అదానీ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయని, ఈ విషయాలు తెలిసినా తగు చర్యలు తీసుకోలేదన్నారు. ఆరోపణలు రావడంతో చాలా ఆలస్యంగా రాజీనామా చేయించారని, పూర్తి విచారణ జరిపి వాస్తవాలు బయట పెట్టలేదన్నారు. ఇప్పటికైనా ఎపిలోని చంద్రబాబు ప్రభుత్వం అదానీ గ్రూపుతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసి, కుంభకోణాన్ని బయట పెట్టి నిందితుల పేర్లనువెల్లడించాలని, దోషులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం, నాయకులు జి బాలసుబ్రమణ్యం, పి బుజ్జి, నరేంద్ర, రాజు, రామకష్ణ, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల అల్లర్లు..!

- శృతిమించుతున్న వైనం - కళాశాలల వద్ద భయం భయం..



ప్రజాశక్తి - ఓజిలి : కళాశాలల వద్ద ఆకతాయిల అల్లర్లు శృతి మించుతున్నాయి. ఈ కారణంగా విద్యార్థినులు విద్యకోసం వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటూ గుండెల్లో భయంతో వెళ్లాల్సి వస్తోంది. సంబంధిత శాఖ అధికారులు నిద్రావస్థలో వుండడంతో విద్యాక్షిని విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది.

మండలంలోని కళాశాలల వద్ద ఆకతాయిల అల్లర్లకు విద్యార్థినులు బెంబేలెత్తుతున్నారు. ఉన్నత విద్య కోసం కళాశాలకు వెళ్లాలంటేనే భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎంతంత వెతికినా ఏముందిలే రక్షణ అనే చందంగా వుంది.. అధికారులు కల్పిస్తున్న రక్షణ తీరు.. రోజురోజుకీ ఆకతాయిల అల్లర్లు శృతి మించిపోతున్నాయి. చేతుల్లో వాహనం ఉంటే చాలు తామే హీరోలా భావించుకొని రహదారుల వెంట రెచ్చిపోతున్నారు. వీళ్ల దూకుడుకి కళ్లెం వెయ్యకపోతే శాంతి భద్రతలు అదుపు తప్పే ప్రమాదం ఉంది. ద్విచక్ర వాహనాలపై అతివేగంగా నిర్లక్ష్యంతో వికృత విన్యాసాలు చేస్తూ ఇతరులను యువత భయ భ్రాంతులకు గురి చేస్తోంది. ఈ అల్లర్లకు పరిసర ప్రాంత వాసులు ఫిర్యాదు చేయడానికి వెనకడుగు వేస్తునడంతో ఆ అల్లరి మూకలకు హద్దులు మితిమీరి పోతున్నాయి. పోలీసులు కళాశాల వద్ద నిఘా పెట్టకపోవడంతో ఆకతాయిల అల్లర్లు మితిమీరిపోతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు క్లాసులు విడిచినప్పటి నుంచి బస్టాండ్లు, ఆటో స్టాండ్ల వద్ద ఆకతాయిలు బైకులతో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వెళ్లటం , విద్యార్థినుల వద్దకు రాగానే సైలెన్సర్‌తో పెద్ద శబ్దాలు చేయడం వల్ల విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నారు. పల్లెటూరు, గ్రామాల్లో ఉన్నత విద్య లేకపోవడంతో తమ పిల్లలను ఉన్నత విద్య కోసం పట్టణ ప్రాంతాలకు పంపిస్తున్నారు. వీరితో పాటు పట్టణ వాసుల విద్యార్థినులు కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే వరకు భయం గుప్పెట్లో పెట్టుకుని ఎదురు చూడాల్సిన పరిస్థితులు తల్లిదండ్రుల్లో నెలకొంటోంది. మరి కొంతమంది తల్లిదండ్రులు విద్యార్థినులను కళాశాలకు పంపించకుండా అర్థాంతరంగా చదువులు కూడా ఆపేసే దుస్థితి ఎదురవుతోంది.

అవగాహన లేమి

విద్యార్థులు పాఠశాల కెళ్లి నేర్చుకున్నది అక్షర జ్ఞానం అయితే అసలు విద్య అంతా తల్లిదండ్రులు వద్ద నుంచి నేర్చుకోవాల్సి వుంది. తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచాల్సిన తల్లిదండ్రులు క్రమశిక్షణను మరిచి పిల్లలకు స్వేచ్ఛను ఇస్తుండడంతో ఆకతాయిలుగా మారి వారి భవిష్యత్తు ఎటు వైపు వెళుతోందో చూడడం లేదు. దీంతో ఏదైనా జరగరాని సంఘటన చోటుచేసుకుంటే వారి బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా తల్లిదండ్రుల ఆశయాలు నీరుగారిపోతున్నాయి.

నిఘా ఏర్పాటు చేయాలి

ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిల అల్లరిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యాసంస్థల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఆకతాయిల అల్లర్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. విద్యార్థినులు కళాశాలకు స్వేచ్ఛగా వెళ్లి వచ్చేలా పోలీసు శాఖ అధికారులు చర్యలు చేపడితే కళాశాల వద్ద పోలీసులు ఉన్నారనే ధైర్యంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినులు కళాశాలకు పంపించి మనోధైర్యంతో ఉండే అవకాశం ఉంది.

క్రైం న్యూస్

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: మండలంలో గుర్తు తెలియని మృతదేహం కనుక్కుని సమాచారం అందించారని ఎస్ఐ మల్లికార్జున్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. బత్తలపల్లం చెక్ పోస్ట్ వద్ద శ్రీకాళహస్తి ప్రధాన రహదారి పక్కనే పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్థానికులు గుర్తించి తమకు సమాచారం అందించారన్నారు. తాము ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. మృతుడు గుర్తు పట్టని విధంగా వుందని, మృతుడు గత రెండు రోజులుగా సమీప ప్రాంతాల్లో తిరిగి నట్టు సిసి పుటేజీ దొరకటంతో సామాజిక మాధ్యమాలలో ఆ ఫోటోను పంపించి మృతుడి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. అనుమానాస్పద స్థితిగా కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

30 కేజీల గంజాయి స్వాధీనం

ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - తిరుపతి : ముందస్తు అందిన సమాచారం మేరకు తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్ ఎస్ఐ బాలకృష్ణ సమాచారాన్ని తిరుపతి అర్బన్ తహశీల్దారు భాగ్య లక్ష్మికి అందించి మహిళా పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అనుమతి చేసి నిఘా వుంచడంతో తిరుపతి ఆర్‌టిసి బస్టాండు వద్ద ఐదుగురు నిందితులను పట్టుకున్నారు. తమిళనాడు కు చెందిన మంజునాథ్, విజయ, మల్లికలు ఎక్కువ మొత్తంలో గంజా కావాలని ఆమెను సంప్రదించగా తనకు తెలిసిన సర్దిపట్టుల కు చెందిన అప్పారావును సంప్రదించారు. అప్పారావు నుండి 30 కేజీల గంజాయిని సంధ్యారాణి సహాయంతో తిరుపతికి తీసుకొచ్చింది. ఆమె విజయ, మల్లిక, మరో సహాయకుడు రాజులతో తిరుపతి బస్ స్టాండ్ కు వచ్చి రమణమ్మకు అప్పగించారు. దీన్ని పోలీసులు కనుక్కుని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద వున్న లక్షా 50 వేలు విలువ చేసే 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జ్యుడిషియల్ కస్టడికి పంపినట్లు పోలీసులు తెలిపారు.

పాకాలలో దారుణం

విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: పాకాలలో అడవి పందుల నుంచి కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి ఉమర్ (26)అనే యువకుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అదే మండలం పంటపల్లి సమీపంలో రైతు మనోహర్ రెడ్డి అడవి పందుల నుంచి పంట పొలాలు కాపాడుకునేందుకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేశాడు. శనివారం రాత్రి పాకాలకు చెందిన ఉమర్ పోలీస్ కేసులో పోలీసులకు దొరక్కుండా తప్పించుకుంటూ తిరుగుతున్నారు. శనివారం రాత్రి మనోహర్ రెడ్డి పొలంలో దూరి తన ఇంటికి వెళ్తుండగా విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రైతు మనోహర్ రెడ్డి తనపై కేసు నమోదు అవుతుందని గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని పొలాల్లో పాతిపెట్టిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పాకాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు: ఎంపీడీవో



కెవిబిపురం ఎంపిడివో రాధారాణి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: కెవిబిపురం మండలంలో 39 పంచాయతీల్లో ఇంటి పన్నులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని కెవిబిపురం ఎంపీడీవో రాధారాణి కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఇంటి పన్నులు, అసెస్మెంట్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. బ్యాంకు అకౌంట్ ఓపెనింగ్, ఎన్పీసీఐ అనుసంధానం కానీ లబ్ధిదారులకు ఖాతాల ఆవశ్యకతపై పోస్టుమాస్టర్లు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామాలలో పరిశుభ్రత, మంచినీటి సరఫరా, ఇంటి పన్నుల బిల్లులపై సమీక్షించారు. గ్రామాలలో రోజువారి కార్యక్రమాలలో అలసత్వం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

యువశ్రీ మురళికి అన్నమయ్య పురస్కారం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ప్రముఖ కవి, రచయిత, ఉపాధ్యాయులు యువశ్రీ మురళికి అన్నమయ్య పురస్కారం లభించింది. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని యూత్ హాస్టల్ లోని సమావేశ మందిరంలో పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులపై జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్యపై స్వీయ కవితలు, తెలుగు భాషా సాహిత్యం కోసం కృషి చేసిన వారికి అన్నమయ్య జాతీయ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరై అన్నమయ్య కవితను వినిపించిన కవి, రచయిత, ఉపాధ్యాయులు యువశ్రీ మురళిని నిర్వాహకులు మద్రిపూడి దేవేంద్ర రావు, పాలకూరు కన్నయ్య, నారాయణ స్వామి, ముఖ్య అతిథులు పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు కృష్ణవేణి, విజయలక్ష్మి లు శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సత్కరించారు.



యువశ్రీ మురళిని సన్మానిస్తున్న అతిథులు

తూనికలు, కొలతల్లో తేడాలుంటే కఠిన చర్యలు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అన్ని దుకాణ షాపుల్లో తూనికలు, కొలతల్లో తేడాలు వుంటే కఠిన చర్యలు తప్పవని తూనికలు, కొలతలు అధికారి మల్లేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. మండలంలో పలు దుకాణాల్లో ఆయన సోమవారం తూనికలు, కొలతలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూనికలు, కొలతల్లో ఏవైనా తేడాలుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఏటా తూనికలకు తప్పనిసరిగా ముద్రలు వేయించుకోవాలన్నారు. తూనికలు తక్కువగా ఉన్న పలు షాపుల యజమానులకు జరిమానా విధించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే సునీల్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో గూడూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై మాట్లాడారు. నియోజకవర్గంలో 15 మందికి, 17 లక్షల 11 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, రహీం, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ వితరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరుకి చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడు వీరయ్య కి ట్రై సైకిల్ ను ఎమ్మెల్యే సునీల్‌కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచ్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రామ్మూర్తినాయుడికి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు నివాళులర్పించారు. సోమవారం నారావారిపల్లెలో వారి ఇంటికి వెళ్లి రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సతీమణి, కుమారులు నారా గిరీష్, నారా రోహిత్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలకు ఎంతో తోడ్పడిన రామ్మూర్తి నాయుడును ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా కార్యకర్తల సంక్షేమానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరుకు చెందిన సతీష్ నాయుడు, పుత్తూరు నాయకులు రవినాయుడు, ధనపాల్, విజయ్ చౌదరి, పాండురంగయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

భవన కార్మికుడు మృతి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీనగర్ కాలనీలో సెంట్రింగ్ పని చేస్తూ అకస్మాత్తుగా కిందపడి మృతి చెందిన సంఘటన సూళ్లూరుపేటలో చోటు చేసుకుంది.సూళ్లూరుపేట మండలం తేవల తేరి కట్ట గ్రామం నుండి ప్రతిరోజు సూళ్లూరుపేటకు కూలి పనిమీద వస్తుంటాడు.ఈ క్రమంలో సోమవారం సెంట్రింగ్ పని చేస్తూ చనిపోయాడు పోలు దయాలకు ఇద్దరు కుమార్తెలు.దయాలు మరణ వార్తతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

ఉడా చైర్మన్‌ని కలిసిన హేమంత్ రాయల్



ఎంవీ ప్రణవ్ గోపాల్ ని కలిసిన హేమంత్‌రాయల్

ప్రజాశక్తి - క్యాంపస్ : సోమవారం విశాఖపట్నంలోని వీఎంఆర్‌డిఏ భవన్లో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఉడా)ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ని పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తిరుపతి టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ కలిసి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి నిరంతరం కృషి చేసినందుకు ఆయనకు పదవి తగ్గడం ఎంతో శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర సీఎం చంద్ర బాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ పార్టీలో పార్టీ కోసం కృషి చేసిన వారికి ఈ మంచి పదవులు ఇస్తారన్నారు.

మహిళలను గౌరవించాలి

- లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేయాలి
- లింగ వివక్ష , హింస వ్యతిరేక ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే, కలెక్టర్ల పిలుపు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మానవజాతి సృష్టికి మూలం స్త్రీనేనని, మహిళ లేనిదే మనిషి లేదని, సమాజంలో ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని, లింగ వివక్షకు, హింసకు వ్యతిరేకంగా కృషి చేయాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో లింగ వివక్ష, హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమ ర్యాలీని ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ మహిళల సంరక్షణ కోసం, లింగ వివక్షకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోష దాయకమన్నారు. అనంతరం ప్రచార పోస్టర్లను కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని, డిఎస్పీ ఎం శ్రీలత డిఆర్‌డిఏ, పీడీ, టిఎన్ శోభన్ బాబు ఆవిష్కరించారు. కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ లింగ విభక్షతకు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. డిఎస్పి శ్రీలత మాట్లాడుతూ సమాజంలో మహిళలు కూడా సత్ప్రవర్తనతో మెలిగి సమాజానికి, కుటుంబ వ్యవస్థకు మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. అనంతరం లింగ వివక్ష ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీని కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే నాని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, ఏపీఎం నాగేశ్వరరావు నాయుడు, డ్వాక్రా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: లింగ వివక్ష, హింసను వ్యతిరేకిస్తూ ఏర్పేడు మండలం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవా రం ర్యాలీ నిర్వహించారు. సమాజంలో విలువలతో కూడిన జీవితాన్ని ఇవ్వాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో హింసకు అడ్డుకట్ట వేసి అందరూ అభివృద్ధి చెందాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం తహశీల్దారు భార్గవి, ఏపీఎం, పోలీసు సిబ్బంది, సంఘం సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: లింగ వివక్షకు వ్యతిరేకంగా బుచ్చినాయుడు కండ్రిగ మండల వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. మండల వెలుగు కార్యాలయ ఏపీఎం మునెయ్య ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మహిళలు అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్ర పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సి సి వెంకటరత్నం, అకౌంటెంట్ గిరిజ, మండల సమాఖ్య లీడర్లు, గ్రామసమాఖ్య లీడర్లు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

కోట : మహిళలు, బాలికలపై వేధింపులు మానుకోవాలని కోట తహశీల్దార్ కేజే జే రావు పిలుపునిచ్చారు. కోట వెలుగు కార్యాలయం ఏపిఎం అనీలా ఆధ్వర్యంలో లింగ వివక్ష వ్యతిరేక దినం నిర్వహించారు. మొట్టమొదటిగా వెలుగు కార్యాలయం నుండి పొదుపు మహిళలుతో కలిసి హింసాత్మాకమైన అరాచకాలును అరికట్టాలని అంటూ ర్యాలీ గా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోట తహశీల్దార్ కటారి జయ జయ రావు, కోట ఎంపిడిఓ వై.వేణు లు పాల్గొన్నారు.

క్యాంపస్ : దేశంలో రాష్ట్రంలో స్త్రీలకు, బాలికలకు చదువు అందించడంతోపాటు భద్రత ఇవ్వవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని విన్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆర్ మీనా పేర్కొన్నారు. ఎస్వియూ మహిళా అధ్యయన కేంద్రం, మహిళా విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్‌పల్లి జడ్పీ హైస్కూల్ లో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని నైన్త్ క్లాస్ అండ్ టెన్త్ క్లాస్ తరగతి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

- ఇద్దరు అరెస్టు, రెండు కోడి పుంజులు, రూ.1480 స్వాధీనం
- 16 ద్విచక్ర వాహనాలు సీజ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని యాగప్ప రెడ్డి కండ్రిగ సమీపంలో ఉన్న చెరువులో కోడి పందేల స్థావరంపై ఆర్‌సిపురం పోలీసులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఆర్‌సిపురం ఎస్ఐ రామాంజనేయులు కథనం మేరకు..తాటితోపు కండ్రిగకు చెందిన రవికుమార్, కిషోర్‌లు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి కోడి పందెం రాయుళ్లను కోడి పందేల స్థావరం వద్దకు రప్పించుకుని కోడి పందేలు నిర్వహిస్తుండగా పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ దాడుల్లో మోతుపల్లి మోహన్ బాబు(తిరుచానూరు.) మార్డాల సురేష్ వేపంజేరి, చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరు మండలం , చిత్తూరు జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కోడి పందెం రాయుళ్లకు చెందిన 16 ద్విచక్ర వాహనాలు, రెండు కోడి పుంజులు, రూ.1480 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు. ద్విచక్ర వాహనాలు ఆధారంగా మిగిలిన కోడిపందెం రాయుళ్లను గుర్తించి పట్టుకుంటామన్నారు. అరెస్టు అయిన ఇద్దరు నిందితులను, కోడిపుంజులు, నగదును పుత్తూరు కోర్టుకు హాజరు పరచినట్లు తెలిపారు. ఈ దాడిలో సురేష్, రమణ, రమేష్, యోబు, వసంతకుమార్ పాల్గొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

పోలీస్ శాఖలో పనిచేసే రవికుమారే నిర్వాహకుడు

మండలంలోని తాటి మాకుల కండ్రిక గ్రామానికి చెందిన రవికుమార్ పోలీస్ శాఖ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. 'తాను పోలీసే కదా..తనను ప్రశ్నించే వారు ఎవరు? ' అనే ధైర్యంతో యాగప్ప రెడ్డి కండ్రిగ అటవీ ప్రాంతంలో వున్న చెరువులో కోడి పందేలు నిర్వహించడం మొదలుపెట్టాడు. రవికుమార్‌పై గతంలో ఎర్రచందనం స్మగ్లింగ్, గంజాయి స్మగ్లింగ్ కేసులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాల్సిన అధికారులే ఇలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం అన్యాయమని దీనిపై కఠిన చర్యలు తీసుకుని మండలంలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని స్థానికులు కోరుతున్నారు. నిందితుడు రవికుమార్‌పై ఎస్‌పి ఎల్ సుబ్బరాయుడు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నైపుణ్య విద్యను బోధించాలి: రిజిస్ట్రారు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: విద్యా వ్యవస్థలో ఆధునిక మార్పులకు అనుగుణంగా నైపుణ్యంతో కూడిన విద్యా బోధనను విద్యార్థులకు బోధించాలని అనంతపురం జేఎన్‌టియూ రిజిస్ట్రారు ప్రొఫెసర్ యస్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని వెంకట్రామాపురం సెవెన్ హిల్స్ ఫార్మసీ 'కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం- సంయుక్తంగా ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆధ్యాపక డెవలప్ మెంట్ కార్యక్రమానికి అతిథిగా జేఎన్‌టియూ రిజిస్ట్రారు ప్రొఫెసర్ యస్ కృష్ణయ్య, గౌరవ అతిథిగా స్విమ్స్ ఫార్మాలజీ విభాగాధిపతి డాక్టర్ కె ఉమామహేశ్వరరావు సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అధ్యాపకులు తమ నైపుణ్యాలు నిరంతరం మెరుగు పరుచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ యం నిరంజన్ బాబు మాట్లాడుతూ "డిజిటల్ ఫార్మసీ పెరుగుదల విద్య, 'పేషెంట్ కేర్‌ను మార్చడం' అంశంపై వివిధ కళాశాలల అధ్యాపకులకు నేటి నుండి ఐదు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తామని ఈ కార్యక్రమ నిర్వహణకు తమ కళాశాలను ఎంచుకొని జేఎన్‌టియూ గ్రాంట్ విడుదల చేసినందుకు అధికారు లకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుండి అధ్యాపకులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జ్యోతి బసిని, జోధన సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేఎన్‌టియూ రిజిస్ట్రారు ఎస్ కృష్ణయ్య

ఆర్‌టిసి బస్సులు ఢీ

- 23 మందికి గాయాలు
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రామచంద్రాపురం: మండలంలోని తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి భాకరాపేట ఘాట్‌లో సోమవారం సాయంత్రం రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. భాకరాపేట ఘాట్ రోడ్ లో పెద్ద మలుపు వద్ద తిరుపతి నుండి పీలేరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, పీలేరు నుండి తిరుపతికి వస్తున్న ఆర్టీసీ బస్సులు ఢీ కొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 23 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 సాయంతో నారావారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) నారావారి పల్లికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. భాకరాపేట ఘాట్ రోడ్ లో రెండు బస్సులు రోడ్డుకు అడ్డం పడడంతో ఘాట్రోడ్‌లో వాహనాల రోడ్డుపై నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది. వెంటనే చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఢీకొన్న ఆర్టీసీ బస్సులను పక్కకి తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని చంద్రగిరిపోలీసులు తెలిపారు.



ఢీకొన్న ఆర్‌టిసి బస్సులు

ఇంటి పట్టా ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి -చిల్లకూరు : 'మా ఇంటికి పట్టా ఇవ్వండి సార్' అంటూ ఓ మహిళ సోమవారం చిల్లకూరు ఎమ్మార్వో శ్రీనివాసులుకు సోమవారం వినతి పత్రం అందించింది. స్పందించిన తహశీల్దారు విచారించి పట్టా త్వరలో ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. మీరు పట్టా కోసం తెరవద్దని ఇంటి పట్టా మీ ఇంటికి చేరుతుందని బాధితులకు చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు.

జూడో పోటీల్లో పల్లం విద్యార్థికి రజితం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈ 22 నుంచి 24వ తేదీ వరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రేణిగుంటలో జిల్లా సెక్రెటరీ జయరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 19 జూడో పోటీల్లో ఏపీ నుండి 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం విద్యార్థి కె నిరంజన్ 40 కిలోల విభాగంలో వెండి పతకాన్ని సాధించాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఏపీ పరంగా ద్వితీయ ఛాంపియన్ షిప్ లభించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, పీఇటి మాస్టర్ పుష్పవాణి, ఉపాధ్యాయులు అభినందించారు.



రజిత పతకం పొందిన నిరంజన్

వైట్ రిబ్బన్ డే పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రంలో హ్యూమానిటీస్ బ్లాక్ సెమినార్ హాలులో ఇంటర్నేషనల్ వైట్ రిబ్బన్ డే మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డి ఉమాదేవి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ టి సీతా కుమారి మాట్లాడుతూ భారతదేశం చరిత్రలో స్త్రీల స్వేచ్ఛ, సమానత్వం ఎలా వుండేది? క్రమేణ ఏ విధంగా హింసాత్మకంగా మారిందో వివరించారు. భారత రాజ్యాంగంలో మహిళలకు వున్న ప్రత్యేక చట్టాలు, సదుపాయాల గురించి వివరించారు. ముఖ్యంగా యువతులు సెల్ ఫోను దుర్వినియోగం చేసుకోకుండా, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్య అతిథి సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వాణి మాట్లాడుతూ విద్యార్థులు వైలెన్స్ నిర్వచనాన్ని మరొకసారి నొక్కి వక్కాణించారు. వైలెన్స్ స్వీయ లేదా ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించేది ఏదైనా హింసేనని వివరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్ లో సెల్ఫీ పాయింటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయ్ భాస్కర్‌కు నివాళి

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి పట్టణం కావమ్మ గుడి వీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు దుబాసి రామ్మూర్తి అన్న కొడుకు పంచాయతీ రాజ్ ఈవోపీఆర్డి దుబాసి విజయ్ భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకులతో కలిసి దుబాసి విజయ్ భాస్కర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, సీనియర్ నాయకులు దుబాసి రామ్మూర్తి, సక్కూరి ధనుంజయ రెడ్డి ఆర్ మునిరత్నం రాయల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

ఏనుగుల బాధిత రైతులకు ఎమ్మెల్యే నాని భరోసా

ప్రజాశక్తి- చిన్నగొట్టిగల్లు: ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన బాధిత రైతులకు అండగా వుండి ఆదుకుంటామని ఎమ్మెల్యే పులివర్తి నాని భరోసా ఇచ్చారు. స్థానిక ఎగవూరు, దిగవూరు గ్రామాల్లో ఏనుగుల దాడిలో నష్టపోయిన పంట పొలాలను ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులు దిగులు పడవద్దని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. రాత్రుల్లో రైతులు సమాచారం లేకుండా పొలాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఫారెస్ట్ సిబ్బంది అప్రమత్తంగా వుండి ఏనుగుల కదలికలను రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అప్రమత్తం చేయాలని ఎఫ్ఆర్‌వో వెంకటరమణకు సూచించారు. ముఖ్యంగా విద్యుత్ సిబ్బంది నిఘా వుంచి విద్యుత్ తీగలలు ఏర్పాటు చేసి అటవీ జంతువు లను వేటాడుతున్న వేటగాళ్లను పట్టుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునా వృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఏనుగును దృష్టిఓ వుంచుకుని విద్యుత్ ఏఈ రియాజ్ అహమ్మద్‌తో అన్నారు. పంట నష్టాన్ని అంచనాలను త్వరితగతిన తయారు చేసి పంపాలని తహశీల్దారు జనార్ధన్ రాజుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మురళి, కొట్టే శివకుమార్, ఆర్‌వి రమణారెడ్డి, అరికెల రామకృష్ణారెడ్డి, చంద్రా మోహన్ రెడ్డి, ఎంపీడీఓ గిడ్డయ్య, ఏఓ సతీష్ కుమార్, ఈఓఆర్‌డీ సోమశేఖర్ రెడ్డి, ఉద్యానశాఖాధికారి శివకుమారి, వ్యవసాయ అధికారిణి ధనలక్ష్మి, ఆయా శాఖ సిబ్బంది, ఎంసీపీ గిరిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.



ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని



రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు హోరాహోరీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బేస్ బాల్ పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. సోమవారం రెండవ రోజు 13 జిల్లాల జట్ల నుంచి 8 జిల్లాలు క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించాయని స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబు, రామకష్ణ తెలిపారు. మొదటగా క్వార్టర్ ఫైనల్ లో విశాఖపట్నం, కష్ణాజిల్లాలు పోటీ పడగా విశాఖపట్నం 3-2 తేడాతో గెలుపొందిందన్నారు. రెండవ క్వార్టర్ ఫైనల్ లో శ్రీకాకుళం, వైయస్సార్ కడప జిల్లా జట్లు తలపడగా కడప జిల్లా విజయం సాధించింది అన్నారు. దీంతో విశాఖపట్నం, కడప జిల్లాల జట్లు సెమీఫైనల్స్ కు అర్హత సాధించాయన్నారు. బాలికల విభాగంలో 8 జిల్లా జట్లు క్వార్టర్ ఫైనల్ కు ప్రవేశించాయన్నారు. మొదటి క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం, అనంతపురం జట్లు పోటీ పడగా 2-0 తేడాతో విజయనగరం విజయం సాధించిందని, రెండవ క్వార్టర్ ఫైనల్ లో చిత్తూరు, కర్నూలు జట్లు పోటీ పడగా 6-5 తేడాతో చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించింది అన్నారు. క్రీడల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికతో ఎటువంటి లోటు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవుల నాయుడు తెలిపారు.



ముక్కంటి సేవలో చదలవాడ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ చైర్మన్ చదలవాడ కష్ణమూర్తి సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులతో పాటు మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తదనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాల పలికి, ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు.

ఆయుర్వేద అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) ప్రకృతితో జీవిస్తున్న మనిషికి ఆయా వాతావరణంలో నివసించే ప్రజలకు అనువైన ఆయుర్వేద వైద్యాన్ని అందించడానికి భారత ప్రభుత్వం దేశ్ కా ప్రకతి పరీక్షణ్ అభియాన్ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఆయుర్వేద వైద్యాన్ని మరింత చేరువ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని తిరుపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుండి డిసెంబర్ 25వ తేదీ వరకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా ప్రజల వివరాలను నమోదు చేసి, వారి నివాస ప్రాంతాలలో ఉండే వాతావరణ పరిస్థితులను, తగనుగుణంగా వారికి ఆహార, ఔషధ నియమాలను పాటించవలసినదిగా సమీప వైద్యులు సూచిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శివుని దర్శించిన ఎంటీబీ చైర్మన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ ఈవో బాపిరెడ్డి, టిడిపి నేత, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు.

వేడుకగా ఎన్టీఆర్ సినీ రజితోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - క్యాంపస్

ఎన్టీఆర్ సినీ రజతోత్సవ వేడుకలు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సెనెట్ హాల్లో ఘనంగా సోమవారం నిర్వహించారు. 75 సంవత్సరాల క్రితం, ఎన్టీఆర్ నటించిన మొదటిచిత్రం మనదేశం ' 1949 నవంబరు 24 విడుదల అయిన రోజు పురస్కరించుకొని మహాబోధి సాహిత్య వేదిక, ఆచార్య జి.బాలసుబ్రమణ్యం అధ్యక్షతన 'ఎన్టీఆర్ సినీగేయ గోష్టి -వజ్రోత్సవ వేడుకల'ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్వియూ ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు, పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీ మోహన్, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య మాదాల



భూపతినాయుడు, ప్రధానవక్త బొబ్బిలి వారసులు బహుముఖ ప్రజ్ఞాశాలి వి.ఎ.కే. రంగారావు, ప్రముఖవక్త ఆచార్య సత్య వాణి, ఎన్టీఆర్ పీహెచ్డీ పరిశోధకులు దాసన్నగారి కృష్ణమూర్తి పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ... ఎన్టీఆర్ సినిరంగప్రవేశం నుండీ ఎదిగిన ప్రస్థానం గురించి చక్కగా వర్ణించారు. ఎన్టీఆర్ పాత్రల్లో, పాటల్లో, నటనలో అణువణువూ భారతీయ సంస్కతి, సంప్రదాయ శైలిలో వుంటాయని, ప్రతి చిత్రంలో పేదవారి గురించి, సమాజం ఎదుర్కొంటున్న అనేక సాంఘిక, సమస్యల గురించిన కథలూ చూపిస్తూ, ప్రజలను చైతన్య పరిచే అనేక అంశాలు ఉండటం విశేషం అన్నారు. తొలి చిత్రం మనదేశంలో ఎన్టీఆర్ పాత్ర, షూటింగ్ ముచ్చట్లు పంచుకున్నారు. రాముడు, కషుడు దేవుడు నిజంగా ఎన్టీఆర్ లాగే ఉన్నట్లు ప్రజలు నమ్మేవారని అన్నారు అతిథులను మోమేంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

జనవరి 10న వైకుంఠ ఏకాదశి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో వైకుంఠ ఏకాదశికి సంబంధించి టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం జరిగింది. ఈ పదిరోజుల్లోనూ విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. జనవరి 10న స్వర్ణరథం ఊరేగింపు, 11న చక్రస్నానం ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు.

వచ్చే ఏడాది జనవరి 10న వైకుంఠ ఏకాదశి ఉండటంతో జనవరి 10 నుంచి 19వ తేది వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలను టీటీడీ కల్పించనుంది. ఇందుకు నలభై రోజులు మాత్రమే ఉండటంతో సన్నద్ధం కావాలని ఆయా శాఖల అధికారులందరినీ అడిషనల్ ఈఓ ఆదేశించారు. ఈ పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం కల్పించేలా జారీ చేయాల్సిన టికెట్ల కోటా, ఇతర అంశాలపై మరో రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. వైకుంఠ ఏకాదశికి సరిపోయే పూల అలంకరణలు, వసతి, శ్రీవారి సేవకులు, స్కౌట్‌లను నియమించడం, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, ఇతర అంశాలపై కూడా



ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్‌వో శ్రీధర్, సీఈ సత్య నారాయణ పాల్గొన్నారు.

తిరుమలలో అడిషనల్ ఈవో తనిఖీలు

తిరుమలలోని హెచ్.టి. షాపింగ్ కాంప్లెక్స్ వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సోమవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. దుకాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దుకాణాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. దుకాణ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని చెప్పారు. అనంతరం హెచ్.టి.షాపింగ్ కాంప్లెక్స్ వెనుకవైపు ఉన్న పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. రామ్ భగిచా బస్టాండ్ వద్ద ఉన్న అన్న ప్రసాద పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూదనప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్పీసీఐ లింక్'కు ప్రత్యేక శిబిరాలు: పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి తపాలా శాఖ కార్యాలయంలో ఎన్పిసిఐ లింకు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తపాలాశాఖ ఇన్స్పెక్టర్ బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భతి, గ్యాస్ సబ్సిడీ సంబంధించిన డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ కావాలంటే ఎన్పిసిఐ లింక్ తప్పనిసరని చెప్పారు. లింక్ కోసం ఆధార్, మొబైల్ ఫోన్ తీసుకు వచ్చి కేవలం రూ.200 రూపాయలతో పోస్ట్ ఆఫీస్ నందు ఐపిపిబీ అకౌంట్ ఓపెన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ ఖాతాలు తెరవడానికి 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలు వరకు వయసు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులని చెప్పారు.

వరద బాధితులకు 'చిల్లీస్' మద్దతు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

మద్రాస్ చిల్లీస్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి సతీష్ రెడ్డి నేతత్వంలో సోమవారం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. విజయవాడ వరద బాధితుల కోసం 2 లక్షల 50వేల రూపాయల విరాళాన్ని చంద్రబాబుకు అందించారు. సహాయ నిధికి మద్దతుగా ముందుకు వచ్చిన అసోసియేషన్‌ను సీఎం ప్రశంసించారు.



క్రీడల ప్రోత్సాహానికి కేటాయించిన నిధులెంత : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గ్రామీణ క్రీడల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను తెలపాలని తిరుపతి ఎంపి గురుమూర్తి ప్రశ్నించారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో గత మూడేళ్లలో 'ఖేలో ఇండియా' ద్వారా కేటాయించిన నిధుల వివరాలు తెలపాలన్నారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో యువత పాల్గొనేలా ప్రభుత్వం దృష్టి సారిస్తుందా? అని ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో క్రీడల అంశంపై గళమెత్తారు. క్రీడల మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలను వివరించాలని కోరారు. కేంద్ర యువజన క్రీడా శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా రూ.869, 600, 880 కోట్లు నిధులు కేటాయించామన్నారు.

'సమగ్ర కులగణన చేపట్టాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

సమగ్ర కులగణన చేపట్టి బీసీ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి నగర పరిధిలోని డీబీఆర్ రోడ్డులోని బీపీ మండల్ విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో అణగారిన వర్గాలకు, వెనుకబడిన ఓబీసీలకు జనగణన, కులగణన సమగ్రంగా చేపట్టలేదని, శాస్త్రీయంగా సముచిత వివరాలు లేకపోవడంతో రిజర్వేషన్ల లబ్ధిని బీసీలు పొందలేకపోతున్నారన్నారు. దేశంలో 50 శాతానికిపైగా ఉన్న బీసీలు రాజ్యాంగ ఫలాలను అందుకోలేక, చట్టసభలలో తగిన ప్రాధాన్యత లేక వంచించబడుతున్నారన్నారు. బీసీలకు తగ్గ రిజర్వేషన్లు అమలుచేసి చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి జగదీష్, మధు, సోమశేఖర్, నాగేంద్ర, యశోద, విజయ్ పాల్గొన్నారు.

5 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



శేషాచలం అటవీ పరిధి అన్నమయ్య జిల్లా రాజంపేట సెక్షన్ లోని పించా డ్యామ్ వద్ద 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాలతో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కపానందకు చెందిన అర్ఎస్ఐ రాఘవేంద్ర బందం రాజంపేట సెక్షన్ లోని పించా డ్యాం వైపు కూంబింగ్ చేస్తుండగా ఆరోగ్యపురం సమీపంలోని చేయ్యేరు వద్ద కొందరు వ్యక్తులను గమనించి వారిని చుట్టు ముట్టేందుకు ప్రయత్నించారని అధికారులు తెలిపారు. పోలీసులను గమనించిన వారు పారిపోతుండగా ఒకరిని పట్టుకోగలిగామన్నారు. పట్టుబడ్డ వ్యక్తి అన్నమయ్య జిల్లాకు చెందినట్లుగా గుర్తించామన్నారు. ఈ ఘటనపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

ఎస్వీ జూలో బెంగాల్ టైగర్ మృతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో 'మధు' అనే మగ బెంగాల్ టైగర్ అనారోగ్య కారణాలతో మత్యువాత పడినట్లు జూ క్యురేటర్ సెల్వం తెలిపారు. మధును 2018 వ సంవత్సరంలో బెంగుళూరు బన్నెరగట్ట బయోలాజికల్ పార్క్ నుండి జంతు మార్పిడి పద్ధతి ద్వారా శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాలకు తీసుకువచ్చామన్నారు. అప్పటినుండి ఏడు సంవత్సరాలుగా ఇక్కడే సంరక్షించబడుతుందన్నారు. వద్ధాప్యం కారణంగా బెంగాల్ టైగర్ మధు సోమవారం ఉదయం 9 గంటల 20 నిమిషాలకు మరణించిందన్నారు. మధు మతదేహాన్ని వెటర్నరీ యూనివర్సిటీ పాథాలజీ విభాగానికి శవ పరీక్ష నిమిత్తం తరలించామన్నారు. ఇక్కడి వైద్యుల బందం మధు మతికి వద్ధాప్యం, బహుళ అవయవ వైఫల్యాలు కారణమని నివేదించారన్నారు.